క్లుప్తంగా

రోడ్డు మరమ్మతుల పరిశీలన



ఆర్మూర్‌టౌన్‌: ఆర్మూర్ నుంచి ఆలూర్ వెళ్లే రోడ్డులో కల్వర్టు, రోడ్డు మరమ్మతుల పనులను శనివారం ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి పరిశీలించారు. రోడ్డు పనులను త్వరితగతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని సంబంధింత కాంట్రాక్టర్‌కు సూచించారు. స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సాధ్యం కాని హామీలతో అధికారంలోకి కాంగ్రెస్



ఆర్మూర్‌టౌన్‌: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు అచరణలో సాధ్యంకాని హామీలతో అధికారంలోకి వచ్చిందని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పల్లెగంగారెడ్డి ఆరోపించారు. పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ 6గ్యారంటీలు 66 మోసాలపై నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయాన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో 420 హామీలు ఇచ్చారని, సంవత్సర కాలం అవుతున్నా ఇచ్చిన హామీలను సంపూర్ణంగా నెరవేర్చలేదన్నారు. ప్రభుత్వం దృష్టి మరల్చడానికి తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడం జరిగిందన్నారు. రేవంత్‌రెడ్డి పరిశీలించి ప్రజలకు అవసరమైన పరిపాలన అందించి జవాబుదారిగా ఉండాలని, లేకపోతే కేసీఆర్‌కు పట్టినగతి కాంగ్రెస్ ప్రభుత్వానికి పడుతుందన్నారు. బీజేపీ నాయకులు కంచెట్టి గంగాధర్, జెస్సు అనిల్, కలిగోట గంగాధర్, ద్యాగ ఉదయ్, నూతుల శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రెంజల్‌లో గురువారం సంత



రెంజల్(బోధన్): మండల కేంద్రంలో ప్రతీ గురువారం సంత నిర్వహించాలని గ్రామస్తులు నిర్ణయించారు. ఈమేరకు గ్రామంలోని రా మాలయంలో శనివారం వారు సమావేశమై చర్చించారు. సంత నిర్వహణకు వ్యాపారులు కలిసి రావాలని కోరాలని సమావేశంలో నిర్ణయించారు. సంతను గ్రామస్తులు విజయవంతం చేయాలని కోరారు. అందుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు.

నాణ్యమైన విద్య, వైద్యం అందించాలి



బాల్కొండ: ప్రజలకు నాణ్యమైన వైద్యం, విద్య అందించాలని ధర్మసమాజ్‌పార్టీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు వారు శనివారం మండల కేంద్రంలో పార్టీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షను ప్రారంభించారు. మండల అధ్యక్షుడు నిశాంత్ మహరాజ్ మాట్లాడుతూ.. అర్హతలను బట్టి ఉపాధి ఉద్యోగాలు కల్పించాలన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించాలన్నారు. పది రోజుల్లో ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేపడుతామన్నారు. నాయకులు వినోద్, రంజీత్, సాయిరాం. శేఖర్, రాజు, రవి, పెంటన్న పాల్గొన్నారు.

మున్సిపల్ ఎన్నికలకు సిద్ధం కావాలి



ఆర్మూర్: మున్సిపల్ పరిధిలోని ప్రతి బూత్‌లో బూత్ కమిటీలను వేసి, రాబోయే మున్సిపల్ ఎన్నికలకు సిద్ధం కావాలని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి బీజేపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పట్టణంలోని 12వ వార్డులో 81వ బూత్‌లో శక్తికేంద్ర ఇన్‌చార్జి ఉదయ్‌గౌడ్ అధ్యక్షతన బూత్ నూతన కమిటి ఎన్నిక కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే పాల్గొ ని, మాట్లాడారు. ప్రతి కార్యాకర్త బూత్ విషయంలో కచ్చితంగా బూత్ కమిటీలను వేయాల్సిన అవసరం ఉందన్నారు. నూతన అధ్యక్షుడుగా చుక్క అనిల్, ప్రధానకార్యదర్శి దొడ్ల నారాయణ, ఉపాధ్యక్షుడిగా ప్రశాంత్‌తోపాటు 12మందితో కూడిన కార్యవర్గంను ఎన్నుకున్నారు. అనంతరం బీజేపీ నాయకులు ఎమ్మెల్యేను సత్కరించారు. మున్సిపల్ మాజీ చైర్మన్ కంచెట్టి గంగాధర్, జిల్లా అధికార ప్రతినిధి జెస్సు అనిల్, సర్వసమాజ్ అధ్యక్షుడు ఆకుల రాజు, నూతుల శ్రీనివాస్‌రెడ్డి, మిర్యాల కిరణ్, ఆకుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించడమే లక్ష్యం

- ప్రభుత్వ గురుకులాలు, హాస్టల్స్‌లో నూతన డైట్ మెనూ ఆవిష్కరణ
- పాల్గొన్న ఎమ్మెల్యేలు, పలు కార్పొరేషన్ల చైర్మన్లు, అధికారులు



కోటగిరి మైనారిటీ కళాశాలలో..



పెర్కిట్‌లోని జ్యోతీబాపూలే పాఠశాలలో విద్యార్థినులతో కలిసి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి



బాల్కొండలో మాట్లాడుతున్న టీఎస్‌ఎండీసీ చైర్మన్ ఈరవత్రి అనిల్



బోధన్‌లోని హాస్టల్ విద్యార్థినులకు దుస్తులు పంపిణీ చేస్తున్న బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి



మోర్తాడ్‌లోని జ్యోతీబాపూలే గురుకులంలో మాట్లాడుతున్న మానాల మోహన్‌రెడ్డి

సాక్షి నెట్‌వర్క్: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ప్రజాప్రతినిధులు, అధికారులు అన్నారు. ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లోని అన్ని ప్రభుత్వ వసతిగృహాలు, గురుకుల పాఠశాలల్లో శనివారం స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి నూతన డైట్ మెనూను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులతో కలిసి వారు భోజనం చేశారు. పెర్కిట్ మహిళ ప్రాంగణంలో గల మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో డైట్ మెనూను ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తల్లితండ్రులు తరచూ పాఠశాలలను సందర్శిస్తూ ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలు అవుతున్నాయా లేదనే విషయాలను పరిశీలించాలన్నారు. పెర్కిట్ సమీకృత బాలుర సంక్షేమ వసతి గృహంలో నూతన డైట్ మెనూను ఆర్మూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నెల్‌దేవ్ లావణ్య శ్రీనివాస్, ఆర్డీవో రాజాగౌడ్, ఏసీపీ వెంకటేశ్వర్‌రెడ్డి ఆవిష్కరించారు. మాక్లూర్ మండలం దాస్‌నగర్ వద్ద గల జ్యోతిబాపూలే, మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో యూనిఫామ్, డైట్ మెనూను తహసీల్దార్ శేఖర్ ప్రారంభించారు.

విద్యార్థులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం..

ఆర్మూర్‌లోని పిప్రిరోడ్డులో గల వేల్పూర్ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డి నూతన డైట్‌మెనూను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. విద్యార్థులు బాగ చదివి ఉన్నతంగా ఎదగాలన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి..

బోధన్‌లోని ఇంటిగ్రేటెడ్ హాస్టల్స్‌లో నూతన డైట్ మెనూను బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మశరత్‌రెడ్డి కలిసి ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని నిర్వాహకులకు సూచించారు. విద్యార్థులకు అందిస్తున్న వంటలను పరిశీలించారు. అనంతరం వసతిగృహ విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేశారు.

విద్యార్థులపైనే దేశ భవిష్యత్..

బాల్కొండలోని ఇంటిగ్రేటెడ్ హాస్టల్, మైనార్టీ బాలికల పాఠశాల, కళాశాల, వసతిగృహాల్లో నూతన డైట్ మెనూను టీఎస్‌ఎండీసీ చైర్మన్ ఈరవత్రి అనిల్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులపైనే దేశ భవిష్యత్ ఆధారపడి ఉందన్నారు. అందుకే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం మెస్ చార్జీలను, కాస్మెటిక్ చార్జీలను పెంచిందన్నారు.



ఆర్మూర్‌లో నూతన డైట్‌మెనూను ఆవిష్కరిస్తున్న రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డి

విద్యార్థులకు మంచిరోజులు వచ్చాయ్..

మోర్తాడ్‌లోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో నూతన డైట్ మెనూను రాష్ట్ర సహకార అసోసియేషన్ యూనియన్ చైర్మన్, డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాతనే గురుకుల పాఠశాలల విద్యార్థులకు మంచి రోజులు వచ్చాయని అన్నారు. బీఆర్‌ఎస్ హయాంలో చాలీచాలని నిధులతో గురుకులాల విద్యార్థులకు కడుపు నిండా అన్నం పెట్టే పరిస్థితి లేదన్నారు. కార్యక్రమంలో ఆయా మండలాల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పెర్కిట్‌లోని బాలుర హాస్టల్‌లో..

ఎడపల్లిలో..

ఎడపల్లి బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర అటవీశాఖ డిప్యూటీ డైరెక్టర్ రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వం గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థులకు ఎన్నో సౌకర్యాలను కల్పిస్తుందన్నారు. బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో మాట్లాడుతూ.. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



మాక్లూర్‌లోని జ్యోతీబాపూలే పాఠశాలలో..

బోధన్ కోర్టులో జాతీయ లోక్ అదాలత్





బోధన్ కోర్టులో లోక్ అదాలత్ నిర్వహిస్తున్న న్యాయమూర్తులు.. ఆర్మూర్ కోర్టు ప్రాంగణంలో..

బోధన్ టౌన్(బోధన్): పట్టణంలోని కోర్టు సముదాయ భవనంలో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. బోధన్ మండల న్యాయసేవ కమిటీ చైర్మన్, న్యాయమూర్తి రవికుమార్ ఆధ్వర్యంలో లోక్ అదాలత్ ద్వారా 3600 కేసులు పరిష్కారమయ్యాయి. అలాగే కక్షిదారులకు ఒక కోటి ముప్పై లక్షల ఐదు వందల పది రూపాయలు చెల్లింపులు జరిగాయి. జరిమానా రూపంలో ఇరవై ఐదు లక్షల ఏడువందల ముపై రూపాయలు ప్రభుత్వానికి జమ అయ్యాయని న్యాయమూర్తి తెలిపారు. మొదటి బెంచ్‌లో రవికుమార్, మధుసింగ్ న్యాయవాది, రెండవ బెంచ్ దేవన్ అజయ్‌కుమార్, మారుతిరావు కన్నా న్యాయవాది, మూడో బెంచ్‌లో పూజిత, సిహెచ్‌వీ హనుమంతరావు న్యాయవాది, నాలుగో బెంచి సాయి శివ, కళ్యాణి న్యాయవాది పాల్గొన్నారు.

ఆర్మూర్ కోర్టులో..

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని కోర్టు ప్రాంగణంలో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈసందర్భంగా మండల లీగల్ సర్వీస్ చైర్‌పర్సన్, సీనియర్ సివిల్ జడ్జి నసీమ్ సుల్తాన మాట్లాడుతూ.. ప్రతి రెండు నెలలకోసారి నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సబ్‌కోర్టు కేసులు బ్యాంకు పీయలేసీలు 309 కేసులు, పీడీఎం కోర్ట్ సీసీ 42, ఎంసీ2, ఓఎస్ 3, ఈపీ1, క్రిమినల్ కేసులు 55, ఏడీఎం కోర్టు కేసులు అడ్మిషన్ కేసులు 36, సీసీ32, డీవీసీ4, ఎంసీ 2 కేసులు పరిష్కారం అయ్యాయి. జూనియర్ సివిల్ జడ్జి వేముల దీప్తి, సెకండ్‌క్లాస్ మెజిస్ట్రేట్ గట్టు గంగాధర్, ఏసీపీ వెంకటేశ్వరరెడ్డి, బార్ అధ్యక్షుడు తెడ్డు నర్సయ్య, శంకర్ పాల్గొన్నారు.

17న చలో హైదరాబాద్

నవీపేట: జీపీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల17న సీఐటీయూ ఆధ్వర్యంలో 'చలో హైదరాబాద్' కార్యక్రమం చేపట్టినట్లు జీపీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు తెలిపారు. ఈమేరకు మండలకేంద్రంలో శనివారం కార్యక్రమ కరపత్రాలను యూనియన్ నాయకులు ఆవిష్కరించారు. జిల్లా కార్యదర్శి జంగం గంగాధర్ మాట్లాడు తూ.. జీపీ కార్మికులకు ఆరు నెలల నుంచి చె ల్లించాల్సిన వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు.

కాంగ్రెస్‌తోనే ప్రజలకు సంక్షేమ ఫలాలు



ఏర్గట్లలో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

- బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి
- ఏర్గట్లలో ప్రజాపాలన విజయోత్సవాలు

మోర్తాడ్(బాల్కొండ): రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాతనే ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి స్పష్టం చేశారు. బీఆర్‌ఎస్ అధికారంలో ఉన్న పది సంవత్సరాల పాటు కేసీఆర్ కుటుంబమే బాగా బతికిందని ప్రజలు కష్టాలు అనుభవించారని వెల్లడించారు. ఏర్గట్ల మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. రైతులకు అధిక మొత్తంలో రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డికి దక్కిందన్నారు. బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌రెడ్డి మాట్లాడుతూ.. తాను ఓడినా ప్రజల క్షేమం కోసం స్థానికంగానే ఉంటూ వారి కష్టసుఖాలు తెలుసుకుంటున్నానని వెల్లడించారు. నియోజకవర్గంలోని 3,500 కుటుంబాలకు తొలి విడతలో ఇంటి నిర్మాణం కోసం ఆర్థిక సాయం అందించనున్నామని తెలిపారు. రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్ చైర్మన్ అనిల్, రాష్ట్ర సహకార అసోసియేషన్ యూనియన్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, కాంగ్రెస్ నాయకులు లింగారెడ్డి, శివన్నోల్ల శివకుమార్, సోమ దేవారెడ్డి, ఆడెపు గంగాప్రసాద్, జీవన్‌రెడ్డి, కొడ పెద్ద భూమేశ్వర్, అనిల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పండ్ల తోటల పరిశీలన

మాక్లూర్: మండలంలోని కృష్ణానగర్, శాంతినగర్‌లలో గల పండ్లు, కూరగాయల తోటలను శనివారం బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి రైతులతో కలిసి పరిశీలించారు. ఇక్కడి రైతులను ఆదర్శంగా తీసుకొని మిగతా రైతులు పండ్లు, కూరగాయల తోటలను సాగు చేసి లబ్ధి పొందాలని ఎమ్మెల్యే సూచించారు.



ఎడపల్లిలో 108అంబులెన్స్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

108 అంబులెన్స్ ప్రారంభం

ఎడపల్లి/బోధన్ రూరల్: ఎడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నూతనంగా వచ్చిన 108 అంబులెన్స్‌ను బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేసేందుకు, ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందించడానికి కృషి చేస్తుందన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అలాగే సాలూర మండలకేంద్రంలోని పీహెచ్‌సీలో 108అంబులెన్స్‌ను ప్రారంభించారు. అనంతరం రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, రికార్డులను పరిశీలించారు. రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్‌హందాన్, మున్సిపల్ చైర్‌పర్సన్ తూముపద్మాశరత్‌రెడ్డి, నాయకులు పులి శ్రీనివాస్, బిల్లా రామ్మోహన్, రజిత యాదవ్, తాహెర్, సంజీవ్, అజార్, కిషన్ గౌడ్, శంకర్ పాల్గొన్నారు.

బోధన్‌లో శాంతి ర్యాలీ

బోధన్‌టౌన్(బోధన్): పట్టణంలో క్రిస్టియన్ శాంతి ర్యాలీ శనివారం నిర్వహించారు. ర్యాలీని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. అంతయ్య చౌదరి, విన్‌సెంట్, థామస్, జ్యోతిరాజ్, ఎడ్వర్డ్ మల్లర్, ప్రసాద్, తిమేతి, వినయ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం..

■ ఘనంగా అయ్యప్ప అరట్టు ఊరేగింపు



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి అరట్టు ఉత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో స్వాములు భజనలు, నృత్యాలు చేశారు. మహిళలు మంగళహారతులతో స్వామివారికి స్వాగతం పలికారు.

■ ఆలయ వార్షికోత్సవాలు ప్రారంభం



బాల్కొండ: మండలకేంద్రంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ 20వ వార్షికోత్సవాలు శనివారం విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. నేడు వీర బ్రహ్మేంద్ర స్వామి-గోవిందాంబల కల్యాణం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

■ నేడు రుద్రూర్‌లో మహా పడిపూజ

రుద్రూర్: మండల కేంద్రంలో ఆదివారం అయ్యప్ప స్వామి సామూహిక మండల మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించనున్నట్లు స్వాములు పద్మ ప్రదీప్, పత్తి రాము, శ్యాం ఒక ప్రకటనలో తెలిపారు. నేడు సాయంత్రం ఆరు గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు కార్యక్రమం కొనసాగుతుందన్నారు.

■ భక్తిశ్రద్ధలతో దత్త జయంతి వేడుకలు

ఎడపల్లి: మండలంలోని ఠానాకాలన్ గ్రామంలోగల దత్తాత్రేయ మఠంలో శనివారం దత్త జయంతి వేడుకలను గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈసందర్భంగా స్వామివారి ప్రతిమను పల్లకీలో ఉంచి, ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

నందిపేట్ మండలంలో..

నందిపేట్(ఆర్మూర్): మండలంలోని కొల్‌పూర్ గ్రామంలోగల భూమయేగేశ్వర ఆశ్రమంలో, నందిపేటలోని కేదారీశ్వర ఆశ్రమంలో దత్తజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆశ్రమ వ్యవస్థాపకులు చింత రమేష్‌స్వామి ఆధ్వర్యంలో కలశ పూజ, ఛండీ యాగం నిర్వహించారు. అలాగే పల్లకీ సేవ నిర్వహించారు. కేదారీశ్వర ఆశ్రమంలో అభిషేకం, డోలారోహణం, హారతి కార్యక్రమాలను నిర్వహించారు.

ఆర్మూర్ పట్టణంలో..

ఆర్మూర్‌టౌన్: పట్టణంలో దత్తత్రేయ జయంతి వేడుకలను క్షత్రీయసమాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.



■ ఆలయాల ముస్తాబు



బాల్కొండ: బాల్కొండ, ముప్కాల్, మెండోరా మండలాల పరిధిలోని సాయిబాబా ఆలయాలు, దత్త మందిరాలు ఆదివారం నిర్వహించే దత్త జయంతి వేడుకలకు ముస్తాబయ్యాయి. దత్త జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు ఆలయ ప్రాంగాణాల్లో అన్నదానాలు నిర్వహిస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

రుద్రూర్: మండలంలోని స్వయం భూబసవేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం దత్తాత్రేయ జయంతి నిర్వహించనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశామన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1	మిస్‌యూ (తెలుగు) - 10.45 పని (తెలుగు) -1.35 మిస్‌యూ - 4.40 7.30 10.20
స్క్రీన్-2	పుష్ప-2 (తెలుగు) - 10.15 2.20 6.25 10.30
స్క్రీన్-3	పుష్ప-2 (తెలుగు) -12.20 4.25 8.30
స్క్రీన్-4	పుష్ప-2 (తెలుగు) -1.20 5.25 9.30

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	పుష్ప - 2 (తెలుగు) - 1.30,7.00
స్క్రీన్-2	మిస్‌యూ (తెలుగు) - 10.40 , 1.20,7.50,10.30
స్క్రీన్-3	పుష్ప -2(తెలుగు)-11.0,4.30,10.00

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	పుష్ప-2(తెలుగు)-10.00,2.05, 6.10,10.15
స్క్రీన్-2	ఫియర్(తెలుగు)-11.45 మిస్‌యూ(తెలుగు)-2.20 పుష్ప-2 (తెలుగు)-5.10 9.15
స్క్రీన్-3	ప్రణయ గోదారి(తెలుగు)-11.10 పుష్ప-2(హిందీ)- 2.20 6.25 10.30
స్క్రీన్ -4	పుష్ప-2(హిందీ)-10.00 పని(తెలుగు) -2.05 మిస్‌యూ-5.10 10.35 ఫియర్(తెలుగు)- 10.35
లలితామహల్	మిస్‌యూ (తెలుగు)
దేవి	పని(తెలుగు)
నటరాజ్	పుష్ప-2 (హిందీ)
విజయ్	పుష్ప-2 (తెలుగు)

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	220	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	79,000	వెండి(కిలో)	96,500
22 క్యారెట్స్	72,890		

- నిజామాబాద్ బిజినెస్

సంక్షిప్తం

అంకాపూర్‌లో రక్తదాన శిబిరం

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామంలో గంగాదేవి యూత్ అసోసియేషన్ స్థాపించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. గ్రామానికి చెందిన 42 మంది యువకులు రక్తదానం చేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు వినోద్‌రెడ్డి, సభ్యులు భూమేష్, స్వామి, మహేందర్, వెంకట్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, సాయి, ప్రణయ్, అశోక్, రహీం, ముక్తార్, ప్రదీప్, కృష్ణ, శ్రీనివాస్, నర్సయ్య, సల్మాన్, రణవీర్, సతీష్ పాల్గొన్నారు.

నందిపేట ఎస్సైగా చిరంజీవి బాధ్యతల స్వీకరణ

నందిపేట్(ఆర్మూర్): నందిపేట పోలీస్‌స్టేషన్‌లో శనివారం నూతన ఎస్సైగా శనివారం చిరంజీవి బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన హరిబాబు బదిలీపై వీఆర్ నిజామాబాద్‌కు వెళ్లారు. చిరంజీవి మెట్‌పల్లి నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన కేదారీశ్వర ఆశ్రమానికి వెళ్లి పూజలు చేశారు. అనంతరం మంగిరాములు మహారాజ్ వద్దకు వెళ్లి ఆశీర్వాదం తీసుకున్నారు.

రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభం

మాక్లూర్: మండలంలోని రామచంద్రపల్లి వడ్డెర కాలనీలో శనివారం సీపీఎం ఆర్మూర్ ఏరియా రాజకీయ శిక్షణ తరగతులను పార్టీ సీనియర్ నాయకులు పెద్ది వెంకట్ రాములు ప్రారంభించారు. ముందుగా అమరవీరులకు సంతాప సభ ఏర్పాటు చేసి, నివాళులు అర్పించారు. నాయకులు కొండ గంగాధర్, సాయిలు, ఎల్లయ్య, లక్ష్మి, భూమన్న, ఓంకార్, రఫీ, గణేష్, పద్మ పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

రుద్రూర్: మండల కేంద్రంలో శనివారం హోప్ ఫర్ లైఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. రిటైర్డ్ టీచర్ కొత్తపల్లి రమేష్, లింగం స్వామి, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

బాల్కొండ: మెండోరాలో ఇటీవల ప్రమాదవశాత్తు పలువురి ఇల్లు దగ్ధం కాగా, బాధిత కుటుంబాలకు శనివారం బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి రూ.10వేల చొప్పున ఆర్థిక సహాయం ప్రకటించారు. నగదును బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి అందజేశారు. నాయకులు మచ్చర్ల రాజారెడ్డి, నవీన్‌గౌడ్, అలుగుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రి తనిఖీ

మోర్తాడ్: మోర్తాడ్‌లోని ప్రభుత్వ ఆస్పత్రిని శనివారం గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు జక్కం అశోక్ సందర్శించి వైద్యులు, రోగులతో మాట్లాడారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి కృషి చేయాలని ఆయన వైద్యులను కోరారు. గ్రామాభివృద్ధి కమిటీ ద్వారా పూర్తిస్థాయిలో సహకారం అందిస్తామని వెల్లడించారు.

బస్టాండ్‌లోకి ప్రయివేట్ వాహనాలు రావద్దు

నవీపేట: మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలోకి ప్రయివేట్ వాహనాలు రావద్దని నిజామాబాద్ 2 డిపో మేనేజర్ సాయన్న సూచించారు. ప్రతి శనివారం మేకల సంతకు వచ్చే వాహనాలు లోపలకు వస్తున్నాయని పలువురు ప్రయాణికులు ఫిర్యాదు చేయడంతో ఆయన సెక్యూరిటీతో కలిసి బస్టాండ్‌ను పరిశీలించారు. వచ్చే శనివారం ఆవరణలో నిలిపిన వాహనాల యజమానులకు జరిమానా విధిస్తామని హెచ్చరించారు.